షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 6 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు

- నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు జరగనున్న సమావేశాలు
- పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటన
- మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి
- దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం

# కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం

- కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం
- భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉంది
- అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదు
- కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉంది
- కుల వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ



హైదరాబాద్

తెలంగాణలో కులగణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు.



## సర్వే నుండి ప్రభుత్వ ఉపాధ్యాయులను మినహాయించండి


- కుటుంబ సర్వేకు టీచర్ల సేవలను ఉపయోగించడం విద్యా హక్కు చట్టం ఉల్లంఘననే
- ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తున్నది
- మీ పాలన పుణ్యమా అని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలపై ఉన్న నమ్మకం రోజురోజుకీ దిగజారుతున్నది

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రేపట్నుంచి చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను - మిగతా3లో

## టీచర్ ఉద్యోగార్థులకు గుడ్‌న్యూస్

- రెండో టెట్ నోటిఫికేషన్ వచ్చేసింది..
- నవంబర్ 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు
- ఇప్పటికే మే నెలలో ఒకసారి టెట్ నిర్వహించగా మరో మారు నోటిఫికేషన్ విడుదల చేయటం విశేషం.



## జనసేన అందరి పార్టీయా, కాదా?

- పవన్ కళ్యాణ్‌పై మంద కృష్ణ మాదిగ తీవ్ర ఆగ్రహం
- మూడో మంత్రి వేరే సామాజిక వర్గం నుంచి ఎందుకు లేదని ప్రశ్న
- ఎన్నికల సమయంలో సీటు కోరితే ఇవ్వలేదని ఆవేదన
- పవన్ కళ్యాణ్ మీద తమ ఆవేదన ఇప్పటిది కాదన్న మంద కృష్ణ
- హోంశాఖపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన మంద కృష్ణ






## ప్రైవేట్ ఆస్తుల స్వాధీనం కుదరదు!

- చారిత్రాత్మక తీర్పును వెల్లడించిన 'సుప్రీం'..
- 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బి) ప్రకారం ప్రతి ప్రైవేటు ఆస్తిని కమ్యూనిటీ ఆస్తిలో భాగంగా పరిగణించలేమని స్పష్టం
- చట్టాలు, విధానాల రూపకల్పనలో రాజ్యాంగం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రభుత్వాలు పాటించాలని ఈ ఆర్టికల్ చెబుతుంది
- ప్రైవేట్ యాజమాన్యంలోని ఆస్తులు ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవచ్చు




## రాహుల్ గాంధీకి ఆరు గ్యారంటీలపై సమాధానం చెప్పే దమ్ముందా?

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ఏం సాధించాలని మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ యాడ్స్ ఇస్తోంది
- కేసీఆర్ ను మించిపోయిన కాంగ్రెస్.
- మాజీ సర్పంచుల పక్షాన బీఆర్ఎస్ ఆందోళన సిగ్గు చేటు
- చంపినోడే సంతాప సభ పెట్టినట్లుంది
- కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసమే మూసీ పునరుజ్జీవం.
- 15 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు ఖర్చు చేయాలనుకోవడమేంది?

కరీంనగర్

రాష్ట్రానికి విచ్చేస్తున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి 6 గ్యారంటీలకు సమాధానం చెప్పే దమ్ముందా? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. దేశమంతా పాదయాత్ర చేశానని చెప్పుకున్న రాహుల్ గాంధీకి ధైర్యముంటే 6 గ్యారంటీలపై తెలంగాణలో పాదయాత్ర చేయాలని సవాల్ విసిరారు. - మిగతా3లో

# నేటి నుంచి కులగణన సర్వే



- బీసీ జనాభా గణాంకాల సేకరణకు ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు సూచన మేరకు ప్రభుత్వం ఉత్తర్వుల విడుదల
- నెలరోజుల్లో కమిటీ రిపోర్టు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశం
- రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను శాస్త్రీయమైన పద్ధతిలో తేల్చాలని హైకోర్టు సూచన

హైదరాబాద్

కులగణనను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం. రేపటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన సర్వే ప్రారంభం కానున్న తరుణంలో సర్వం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే బీసీ జనాభా గణాంకాల సేకరణకు ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు సూచన మేరకు ప్రభుత్వం ఉత్తర్వుల విడుదల చేసింది. బీసీ కులగణనకు డేడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వర్ రావును నియమించారు. నెలరోజుల్లో కమిటీ రిపోర్టు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను శాస్త్రీయమైన పద్ధతిలో తేల్చాలని హైకోర్టు సూచించింది. దీని కోసం 2 వారాల్లో డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని అక్టోబర్ 30న ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం వారం రోజుల్లోనే ఈ కమిషన్ ను నియమించింది. డిసెంబర్ 9లోగా బీసీ కులగణన - మిగతా3లో



## కెనడాది నిరాధార ఆరోపణలు చేస్తోంది

- మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నా...!
- కెనడాపై జైశంకర్ తీవ్ర ఆగ్రహం
- భారత దౌత్యవేత్తలపై నిఘా పెట్టిందని... ఇది సరికాదని మండిపాటు
- అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారని విమర్శ

షణ్ముఖ
వెలుగు
ePaper
www.shanmukhavelugu.com



# నూతన ప్రజాతంత్ర విప్లవ సాధనకు ఉద్యమించాలి

**సిపిఐ ఎంఎల్ నర్సంపేట జోనల్ కమిటీ నాయకుడు ఈరేల్లి రామచందర్**

**షణ్ముఖ వెలుగు ఖానాపురం ప్రతినిధి నవంబరు 05:** భూమి భుక్తి పేద ప్రజల విముక్తి కోసం పోరాడుతూ భారత విప్లవోద్యమంలో ప్రాణాలను అర్పించిన విప్లవ వీరుల పోరాట స్ఫూర్తితో నూతన ప్రజాతంత్ర విప్లవ సాధనకు ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ నర్సంపేట జోనల్ కమిటీ నాయకుడు ఈరేల్లి రామచందర్ పిలుపునిచ్చారు. నవంబర్ 1 నుండి 9 వరకు భారత విప్లవోద్యమ వీరుల స్మారక వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామంలో ఎర్రజెండాలను ఎగురవేసి అమర వీరులను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈరెల్లి రాంచందర్ మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ఆర్థిక సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ సామ్రాజ్యవాద పెట్టుబడిదారి కంపెనీలకు కట్టబెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు దేశంలో 78 సంవత్సరాల పార్లమెంటరీ పాలనలో పేదలకు ఉచిత విద్య, వైద్యం, భద్రతతో కూడిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో పేదరికం నిరుద్యోగం కుల,మత ఆర్థిక అసమానతలు రూపుమాపడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. దేశంలో ప్రజల సంక్షేమాన్ని, ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా దేశాన్ని మతోన్మాద ఫాసిజం వైపు తీసుకెళ్తు దేశ లౌకిక వ్యవస్థ విచ్ఛిన్నానికి పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 420 హామీలను ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు.



పాలకవర్గ పార్టీలన్ని ఒకే టానుగుడ్డలన్న విషయాన్ని మర్చిపోకూడదని, ప్రభుత్వాలు మారిన ప్రజల వెతలు, తలరాతలు మాత్రం మారటం లేదని, ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చేది కమ్యూనిస్టు విప్లవకారులేనన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని కోరారు.

ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన విప్లవకారులను స్ఫూర్తిగా తీసుకొని కులం మతం దోపిడీ పీడన అణచివేత లేని సమ సమాజ స్థాపన కోసం జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవ పోరాటాల్లో ప్రజలంతా క్రియాశీలక భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గ్రామ కార్యదర్శి బోనగిరి సారన్న రామ్మూర్తి రైతు సంఘం జిల్లా నాయకులు బానోతు రాజు సుక్క వీరన్న తేజావత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజ భాగస్వామ్యానికి మూలాధారం " ఆశా "కార్యకర్త

**డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఐ.ప్రకాష్**

**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 05:** ప్రతి ఆశా కార్యకర్త తన గ్రామంలోని ప్రజారోగ్య కార్యక్రమాల్లో ఆరోగ్య సమాజ భాగస్వామ్యానికి మూలాధారం కావాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఐ.ప్రకాష్ అన్నారు. వరంగల్ జిల్లా ఖానా పురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఐ.ప్రకాష్ మాట్లాడుతూ ఆరోగ్యం దాని సామాజిక నిర్ణయాధికారాల పై అవగాహన కల్పించడంతో పాటు స్థానిక ఆరోగ్య ప్రణాళిక ఇప్పటికే ఉన్న ఆరోగ్య సేవల వినియోగం జవాబుదారీతనం కోసం సంఘాన్ని సమీకరించే ఆశా సమాజంలో ఆరోగ్య కార్యకర్తగా ఉంటారన్నారు. ఆరోగ్య సేవలను పొందడం కష్టంగా ఉన్న జనాభా లోని అణగారిన వర్గాలకు ముఖ్యంగా మహిళలు పిల్లలకు ఏవైనా ఆరోగ్య సంబంధిత విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. నవజాత శిశు సంరక్షణ ఆవశ్యకత గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పుట్టిన వెంటనే పిల్లకు తల్లికి అనుబంధం కలిగి ఉండడం పుట్టిన వెంటనే ఒక గంట లోపు బిడ్డకు తల్లిపాలు అందించడం ముర్రు పాలు పట్టించడం చాలా ముఖ్యమని ముర్రుపాలు లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. తల్లికి బిడ్డకు సంరక్షణ చేయాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని బరువు తక్కువ పుట్టిన పిల్లలకు మెత్తని నులి దుస్తుల్లో ఉంచాలని




వెచ్చగా ఉండేలా చూడాలని పుట్టిన వెంటనే శిశువు ఏడ్చేటట్లు చూడాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించాలని టీకాలు వేయించుకొని పిల్లలను గుర్తించి తప్పనిసరిగా వారి గూడ టీకాలు అందేలా ఆశా వర్కర్ లు చూడలన్నారు. కీటక జనిత వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జాతీయ టిబి నిర్మూలన కార్యక్రమం కుష్టు నివారణ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని ఆశా లకు సూచించారు. బిపి షుగర్ పేషెంట్లను గుర్తించి వారికి మందులు అందించాలని ఆరోగ్య విద్య బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య పల్లె డాక్టర్లు డాక్టర్ రుచిత డాక్టర్ కల్పన డాక్టర్ సునీత సూపర్వైజర్ దామోదర్ రెడ్డి వైద్య సిబ్బంది కనక లక్ష్మి రోషిని సునీత సుజాత,జ్యోతి వినోద ప్రతిభ జ్యోతి రమ్య ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్ హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసం భూమా నందం

**జిల్లా దీపారాణి కటుకం గణేష్ లను సన్మానించిన కోరుట్ల పద్మశాలి సంఘం**



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి నవంబరు 05**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం పద్మశాలి యువత ఆధ్వర్యంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన వాసం భూమా నందం తెలంగాణ చేనేత ఐక్య వేదిక మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా నియమితులైన జిల్లా దీపారాణి కాకతీయ మహానంది జాతీయ సేవా రత్న అవార్డు పొందిన కటుకం గణేష్ లను సన్మానించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ఎంబేరి నాగభూషణం జిందం లక్ష్మీనారాయణ జిల్లా నాయకులు రుద్ర శ్రీనివాస్ జిల్లా ధనుంజయ్ గడ్డం మధు రుద్ర సుధాకర్ ముల్క ప్రసాద్ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్ కోశాధికారి అందే రాజ్ కుమార్ సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి కార్యవర్గ సభ్యులు ఎక్కల్ దేవి రాంచందర్ అంగరి రామకృష్ణ యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్ వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు ఎక్కలదేవి గంగాధర్ గాజెంగి లక్ష్మీపతి రాడం అశోక్ కటుకం రమేష్ అందే వెంకట్రాజం మహిళా విభాగం కన్వీనర్ మచ్చ కవిత కటుకం లలిత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చిత్రపటాలకు పాలాభిషేకం

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 05:** విద్యార్థిని విద్యార్థులకు దీపావళి కానుక గా కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఎస్సి ఎస్టి బీసీ మైనార్టీ మహిళా సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం నలభై శాతం డైట్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచి మరింత మంచి పౌష్టికాహారం అందించేందుకు కొత్త డైట్ ను సిద్ధం చేసిందని ఇందుకు కృతజ్ఞతగా జమ్మికుంట లోని బాలుర వసతి గృహంలోని విద్యార్థులు ప్రభుత్వ




వసతి గృహా విద్యార్థులు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చిత్రపటాలకు ఎన్ ఎస్ యుఐ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు ఎం.డి ఇమ్రాన్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులపై చూపిన నిర్లక్ష్యాన్ని గుర్తు చేస్తూ మండిపడ్డారు బిఆర్ఎస్ అహంకార పాలనకు వ్యతిరేకంగా ఆనాడు విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యమాలను చేశారు...ఆ రోజు చేసిన ఫలితమే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రైతులకు విద్యార్థులకు నిరుద్యోగులకు అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు ఇందుకు గాను డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచినందున సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ సలీం ఎగ్గని శ్రీనివాస్ చిన్నింటి నాగేంద్ర పోతుల శ్రీనివాస్ చంద్రగిరి శ్రీనివాస్ చిలివేరు రాజమౌళి గొట్టే ప్రభుదాస్ చెంచల శ్రీనివాస్,సింగిరెడ్డి రంజిత్ రెడ్డి బిసాడి వంశీ గడ్డం రమేష్ గుల్లి సమ్మయ్య గుర్రపు ప్రవీణ్ ఉప్పుల సాంబశిరెడ్డి ఎండీ అలీమ్ లోకిని అంజి పనికెల శ్రీకాంత్ కొండ రాజు జీయా ఉల్ అలీ ఏ శ్రీను రాకేష్ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్కారు బడులకు నవంబర్ ఆరు నుండి ఒంటిపూట తరగతులు!

**లి ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబర్ 05:** రాష్ట్రంలో నేటి నుంచి ఒంటి పూట తరగతులు మొదలు కానున్నాయి ప్రభుత్వం చేయనున్న కుల గణన సర్వేలో ప్రభుత్వ ప్రాథమిక స్కూళ్ల టీచర్లను వినియోగించుకోనుంది. ఈ నేపథ్యంలోనే ప్రైమరీ స్కూల్స్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తరగతులు.




సర్వే పూర్తయ్యే వరకు ఈ ఒంటి పూట బడులు కొనసాగనున్నాయి. అటు ఈ సర్వేను ఈ నెల 30 వరకు పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..**





**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి నవంబరు 05** టేక్మాల్ రైతులు పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సీసీ మేడం స్వరూప అన్నారు. కాద్లూ ర్ గ్రామంలో ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీసీ స్వరూప ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి దళారుల చేతుల్లో మోసపోవద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యానికి గిట్టుబాటు ధర ఉంటుందని రైతులు కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే వరి ధాన్యాన్ని విక్రయించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ స్వరూప వివోఏ స్వరూప రాణి వి ఓ అధ్యక్షురాలు దేవమ్మ కార్యదర్శి శైలజ గ్రామ పెద్దలు నాయి కోటి నరసింహులు మెడబోయిన సత్తయ్య కానగారి రమేష్ పోచ మల్లేశం గోవిందు రాజు పల్లి పవన్ పోచ లచ్చయ్య వేల్పుగొండ రాముగౌడ్ పోచ కిష్టయ్య సొంగ యాదయ్య వడ్ల భూమేష్ లంబాడి రాజు నీల రాములు ఓబపల్లి రమేష్ పోష సంతు తలారి శంకరయ్య వడ్ల విశ్వేశ్వర్ నీల సత్తయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట శాంతి నగర్ లో నలుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 05:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శాంతి నగర్ లోని ఓ ఇంట్లో మంగళవారం పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం తో పోలీసులు దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుండి 2850 నగదు తో పాటు పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని టౌన్ సీఐ రమణమూర్తి హెచ్చరించారు. దాడుల్లో ఎస్ ఐ రవికుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయండి





**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 05:** మరిపెడ మండల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోటీ పరీక్షలు నవంబర్ 7 ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని జన విజ్ఞాన వేదిక మరిపెడ మండలం అధ్యక్షులు బయగాని రామ్మోహన్ ప్రధాన కార్యదర్శి అయినాల నవీన్ తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ మరిపెడ మండలం నుండి ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ విద్యార్థులు మొత్తంగా 3000 మంది చెకుముకి పరీక్ష రాస్తున్నారని అన్నారు. సీల్డ్ క్వశ్చన్ పేపర్స్ ఇప్పటికే వివిధ పాఠశాలలకు అందజేశామని చెప్పారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా పిల్లలు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుంటారని, విద్యార్థిని విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని, సృజనాత్మకతను వెలికి తీయడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ దోహద పడుతుందని, అందువల్ల బాధ్యులందరు చెకుముకి పరీక్షను విజయవంతం చేయాలని కోరారు

## జగిత్యాల మెడికల్ కాలేజీ లో సీటు సాధించిన కోరుట్ల విద్యార్థిని తుమ్మ అక్షిత



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి నవంబరు 05:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ స్థానిక అర్బన్ కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబం తుమ్మ రాజేశం తల్లి శ్రీదేవి ల కూతురు అక్షిత చిన్నప్పటినుండి చదువుపై ఆసక్తి చూపడంతో తను కష్టపడి చదవాలని ఆర్థిక పరిస్థితుల గురించి ఆలోచించవద్దని అనునిత్యం తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివిన అక్షిత జగిత్యాల లోని మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించడంతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తుమ్మ అక్షిత ను శాలువాతో సన్మానించి అభినందించారు

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశంలోనే చారిత్రాత్మకం

ఇంటింటి సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 05 :** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా కుల గణన ప్రారంభం కానుందని ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని రామారావు అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని అందు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపడుతున్నదని చెప్పారు. తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశానికి రోల్ మోడల్ గా నిలువబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమ న్యాయం సమాన హక్కులు లభిస్తాయని ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని కోరారు ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని ఇంగిలే రామారావు కోరారు.

## మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 05:** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని మెట్ పల్లి పట్టణ బస్ డిపో సర్కిల్ వద్ద డీఎస్పీ ఉమా మహేశ్వర రావు ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం సాయంత్రం విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తూ విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. గంజాయి నాటుసారా మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టేందుకు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రోడ్డు మార్గాలు ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సీఐ నిరంజన్ రెడ్డి ఎస్సైలు చిరంజీవి అనిల్ కిరణ్ రాజు లు సుమారు 50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యదర్శిగా ఉజ్జగిరి శ్రీనివాస్ నియామకం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 05 :** మెట్ పల్లి పట్టణంలోని మహా లక్ష్మి ఆలయ ప్రాంగణంలో మున్నూరు కాపు సంఘం సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ఉపాధ్యక్షులు బండారి శంకర్ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి లు హాజరయ్యారు ముఖ్య అతిథులను ఘనంగా శాలువాలతో మెట్ పల్లి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శిగా మెట్ పల్లి మాజీ కౌన్సిలర్ ఉజ్జగిరి శ్రీనివాస్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఉజ్జగిరి శ్రీనివాస్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీహరి మాస ప్రవీణ్ కౌన్సిలర్ వజ్జల బుచ్చిరెడ్డి గాజా రాజారెడ్డి, గోనెల రాజారెడ్డి కూన గోవర్ధన్ రాజశేఖర్ మొరపు జలంధర్ మహేందర్ నందగోపాల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన పథకం జమ్మికుంట లో

# నెంబర్ వన్ గా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 05:** దేశంలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని చేతి కుల కళాకారులకు విశ్వ కర్మ యోజన పథకం గొప్ప వరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ టెక్నాలజీ సెంటర్ బోనగిరి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వకర్మ యోజన ట్రైనింగ్ సెంటర్ ను మంగళవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. జమ్మికుంట కేంద్రంగా సుమారు 5000 మందికి వివిధ రకాల వృత్తులకు సంబంధించి ట్రైనింగ్ అందించి విశ్వకర్మ యోజన పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న శ్రీ టెక్నాలజీ సెంటర్ నిర్వాహకులు శ్రీధర్ ను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తులు చేసే చేతి వృత్తుల్లో పనిచేసే వెనుకబడిన వర్గాల కోసం బిజెపి మోడీ ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. గురు శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి సాంప్రదాయ పనిముట్లను చేతులను ఉపయోగించి పనిచేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. చేతి పనుల వారు కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం వారిని దేశీయ గ్లోబల్ మార్కెట్ తో అనుసంధానం చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ముఖ్యంగా ఇందులో తొలుత 18 సాంప్రదాయ వృత్తులకు ఈ స్కీం ప్రయోజనాలు అందుతున్నాయని, అందులో వడ్రంగి స్వర్ణకారులు కుమ్మరి కమ్మరి శిల్పులు రాతి పని చేసేవారు చెప్పులు తయారు చేసేవారు, తాపీ మేస్త్రీ లు బుట్టలు చాపలు, చీపుర్లు తాళ్లు అల్లే వారు సాంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసే వారు క్షురకులు పూలదండలు తయారు చేసేవారు, లాండ్రీ, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారు ఉన్నారని తెలిపారు. ఈ వృత్తుల వారికి శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని పారిశ్రామిక పనిముట్ల కోసం అవసరమైన వారికి 15000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అలాగే పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని తొలివిడత లక్ష రూపాయల వరకు, రెండో విడత రెండు లక్షల రుణం అందిస్తారని, దీనికి కేవలం 5% వడ్డీ వసూలు చేస్తారని వివరించారు. ఇంతటి గొప్ప పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జమ్మికుంట ప్రాంత ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండడం సంతోషకరమన్నారు. ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు విశ్వకర్మ యోజన కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ పల్లపు రవి ఇటికాల స్వరూప తుడి రవి చంద్రా రెడ్డి బచ్చు శివకుమార్ మోడం రాజు రావుల శ్రీనివాస్ కొండ్లె నాగేష్ బూరుగుపల్లి రాం గర్రెపల్లి నిరుపారాణి పొన్నగంటి రవి ముకుందం సుధాకర్ ఉడుగుల మహేందర్ కొండపర్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



## కొనుగోలు కేంద్రాలను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

యమాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న

**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి నవంబరు 05** ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని యమాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో యామాపూర్ వేములకుర్తి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు స్థానిక నాయకులు రైతులతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని అన్నారు.ప్రభుత్వం క్వింటాలు ఏ గ్రేడ్ రకం వరి ధాన్యం 2,320 బి గ్రేడ్ ధర 2300 రూపాయలకు విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట రెడ్డి విండో వైస్ చైర్మన్ అరె గంగారెడ్డి డైరెక్టర్ లు పల్లె నాగేష్ ,దోనికెన రాజేష్ గుజ్జె గంగాధర్ గడ్డం శంకర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్, నాయకులు క్యాతం తిరుపతి రెడ్డి,పోతరాజు శివ రాజం కాశి రెడ్డి భాస్కర్ రెడ్డి దెశెట్టి రాజారెడ్డి, పెంట లింబాద్రి రాధారపు దేవదాస్ వెల్పుల శ్రీనివాస్ మెర్తాడి గంగారెడ్డి సహకార సంఘం సిఇఒ నేమురి మహేందర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు కె.ఎం.పాండు

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 05 :** చింతల్ ప్రధాన రహదారి పాండు మార్గ్ లో కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత "కె.ఎం.పాండు" 6 వ వర్ధంతి సందర్భంగా కె.ఎం.పాండు విగ్రహానికి వారి తనయుడు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత నేత కె.ఎం.పాండు తో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు అభిమానులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం – విద్యతోనే అసమానతలను తొలగించవచ్చుని నమ్మిన గొప్ప సంఘ సంస్కర్త దివంగత నేత కె.ఎం.పాండు అని అన్నారు. కుల, మత, ప్రాంతాల కతీతంగా జాతీయ సమైక్యత, దేశ రక్షణ కోసం 1965లోనే జాతీయ రక్షణ నిధికి విరాళాలను అందించిన మహా నేత అని అన్నారు. యువ కార్మిక నాయకుడిగా కార్మిక, కర్షక వర్గాల పక్షాన నగరంలో జరిగిన మహా సభలకు హాజరై కార్మికుల బాధలను ప్రపంచానికి చాటిన కార్మిక పక్షపాతి అని అన్నారు. కుత్బుల్లాపూర్ లోని ఎంతోమంది నాయకులకు రాజకీయ ఓనమాలు నేర్పిన రాజకీయ దురంధరుడు పాండు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

–కొత్త కమిషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**షణ్ముఖ వెలుగు గండి మైసమ్మ ప్రతినిధి నవంబరు 05** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నేతలు మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ నూతన కమిషనర్ ఎస్. హరీష్ ను కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కే సలీమా, నిరంజన్ తదితరులు కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ తరపున కమిషనర్ కు మొమోరాండం సమర్పించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు జర్నలిస్టుల సమస్యలపై దాదాపు అరగంట సేపు కమీషనర్ తో చర్చించడం జరిగింది. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య గత నలభై ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటి, దక్కన్ సొసైటీ, తెలంగాణ సొసైటీ తదితర సొసైటీ లలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులతో పాటు ఏ సొసైటీలో లేని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాల ఇవ్వాలని వారు కోరారు. అదే విధంగా జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికీ ఏ ఒక్క ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేయడం లేదని ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. చిన్న పత్రికలకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయని, ఆ సమస్యలను పరిష్కరించి చిన్న పత్రికలను ఆదుకోవాలని అన్నారు. మీడియా అకాడమి ఛైర్మన్ అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణిపై వారు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై కమీషనర్ హరీష్ స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.



# రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను వేగవంతం చేయాలి

... బిజెపి మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 05 :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని బిజెపి మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ నంద గంగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. దేశానికి వెన్నుముక ఐన రైతన్న కష్టాలను పట్టించుకోవటం లేదని ఆరోపించారు. పండించిన పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దళారులు రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకే వడ్లు కొనుగోలు చేస్తున్నారు అని అన్నారు దీంతో రైతన్నలు నష్టపోయి అప్పుల ఊబిలో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట రుణ మాఫీ నామమాత్రంగా చేశారని ఇప్పటి వరకు రైతు భరోసా రైతులకు అందించలేని దుస్థితి ఏర్పడడం పట్ల ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతు సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రైతులను చైతన్య పరిచి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతుల సమస్యలు పరిష్కారం లభించే వరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం రెవెన్యూ అధికారికి రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు జాంగిర్ ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీ కారి కృష్ణ అధికార ప్రతినిధి దశరథ కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి సీనియర్ నాయకులు తోట మల్లయ్య ఉపాధ్యక్షులు మాసపేట రాజు కాంతి రవి ప్రధాన కార్యదర్శి కల్లేపు రాజు నాయకులు కె మధు వెంకటేష్ సతీష్ శ్రీకాంత్ నాగరాజు శంకర్ పరశురాములు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కళాశాలలో ఘనంగా జంపాల వర్ధంతి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 05:** జార్జి రెడ్డి ఇచ్చిన పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాల్లో ముందు కొచ్చిన జంపాల ప్రసాద్ రాష్ట్ర వ్యాప్తంగా పిడిఎస్యూ ను పునర్ నిర్మించాడని మొదటి మహాసభ ను ఎమర్జెన్సీ కాలంలోనే ఘనంగా నిర్వహించి ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థులను విద్యార్థి సంఘంగా మార్చి రాష్టం నలువైపులా పిడిఎస్యూ ను విస్తరించే లా చేయడం జరిగిందని పిడిఎస్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం నాగరాజు బేజాడి కుమార్ లు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు రాచకొండ ఉదయ్ అధ్యక్షతన మంగళవారం జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50 వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సభలో నాగరాజ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం సకల జనుల సమస్యల పరిష్కారానికై నిరంతర పోరాటం చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్ విప్లవ విద్యార్థి నేత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ను ఎమర్జెన్సీ పేరుతో ఇల్లందు ప్రాంతం చీకటి గండ్ల అడవిలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా కాల్చి చంపిందని ఆరోపించారు. జంపాల స్ఫూర్తితో విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ మాజీ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్ సాత్విక శ్రావణి రమ్య కల్పన దివ్య నరేష్ కృష్ణ అరుణ్ రాజు కిరణ్ విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ది

...పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబర్ 5:** గత బిఆర్ఎస్ పాలనలో గ్రామ పంచాయతీలకు బిల్లులు చెల్లించక సర్పంచులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తీసుకొచ్చిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదేనని ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ విమర్శించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీష్ రావు సర్పంచుల కు బిల్లులు చెల్లించని పాపాన్ని మూట గట్టుకున్నాడని అన్నారు సర్పంచుల సమస్యలపై మాట్లాడే కనీస అర్హత లేదని మాజీ మంత్రి హరీష్ రావుపై మండిపడ్డారు. గత పాలనలో నిధులు ఇవ్వకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని ఆశాభావాన్ని ప్రకటించారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజల సహకరించాలి

కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి నవంబరు 05** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అసలైన అర్హులకు అందించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపడుతోందని, ప్రజలు ఈ సర్వేకు సంపూర్ణంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు కోరారు. మంగళవారం పాత్రికేయులకు పత్రిక ప్రకటనలో రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన ఇంటింటి సమగ్ర సర్వేకు సర్వం సిద్ధమైందన్నారు. ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా 80 వేల మంది సేవలను వినియోగించుకోవాలని సర్కారు నిర్ణయించిందని తెలిపారు. ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు కుల గణన సమగ్ర సర్వే నిర్వహించనున్నారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో సమగ్ర సర్వే నిర్వహించక పోవడంతో అసలైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి అసలైన అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు. సర్వే కోసం ఇంటింటికి వచ్చే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి సంపూర్ణంగా సహకరించి అడిగిన ప్రతి వివరాలను అందించాలని కోరారు. అదే విధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం పేరిట అర్హులకు కాకుండా కేవలంతో పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ఇళ్లను అందించారని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వం అర్హులు అయిన ప్రజలను గుర్తించి పేదలకు మాత్రమే ఇండ్లను అందిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కోరుట్ల నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కోర్టు తీర్పులను విమర్శించే హక్కు మీడియాకు ఉంది.




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి నవంబరు 05:** కోర్టులు ఇచ్చే తీర్పులను నిష్పక్షపాతంగా విమర్శించే హక్కు మీడియాకు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కైన భావప్రకటనా స్వేచ్ఛ లో ఇది భాగమేనని తెలిపింది. తీర్పులను సహేతుకంగా విమర్శించటంనేరం కాదని, అదొక హక్కని పేర్కొంది. న్యాయమూర్తులతో సహా ఎవరూ లోపరహితులు కాదని... సద్విమర్శ లను ప్రోత్సహించాలని తెలిపింది. మాజీ కేంద్ర మానవ వనరుల మంత్రి కపిల్ సిబాల్, ప్రముఖ ఆంగ్ల దిన పత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా,ఆ పత్రికా విలేకరిలపై దాఖలైన కోర్టు ఉల్లంఘన కేసుపై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ తీర్పునిచ్చింది.

1995లో న్యాయవాదిగా ఉన్న సిబాల్ న్యాయ వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిపై టైమ్స్ఆఫ్ఇండియాలో ఒకవ్యాసం రాశారు. దానిపై కోర్టు ఉల్లంఘన కేసు నమోదైంది.

# ప్రైవేట్ ఆస్తుల స్వాధీనం కుదరదు!




ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు వీలులేదని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పును ఇచ్చింది. సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు మరో ఆరుగురు న్యాయమూర్తులు ఒకటి.. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సుధాన్షు ధూలియా వేర్వేరుగా మూడు తీర్పును రాశారు.

సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ రాజేశ్ బిండాల్, జస్టిస్ ఎస్సీ శర్మ, జస్టిస్ ఏజీ మసీష్ రాజ్యాంగ ధర్మాసనం పిటిషన్లపై విచారణ జరిపి తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బి) ప్రకారం ప్రతి ప్రైవేటు ఆస్తిని కమ్యూనిటీ ఆస్తిలో భాగంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. చట్టాలు, విధానాల రూపకల్పనలో రాజ్యాంగం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రభుత్వాలు పాటించాలని ఈ ఆర్టికల్ చెబుతుందని.. ప్రైవేట్ యాజమాన్యంలోని ఆస్తులు ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవచ్చని.. కానీ, ఒక వ్యక్తికి చెందిన ప్రతి వనరునూ ఉమ్మడి ప్రయోజనంగా పరిగణించబడదని.. అది భౌతిక అవసరాలకు తగినదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

దాంతో సుప్రీంకోర్టు 1978 నాటి ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 4:3 మెజారిటీతో ఇచ్చిన తీర్పును పక్కనపెట్టింది. ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వం అన్ని ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చని పేర్కొంది. ప్రత్యేక ఆర్థిక, సామ్యవాద భావజాలం స్ఫూర్తితో ప్రభుత్వం ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చని ఏడుగురు న్యాయమూర్తుల మెజారిటీ నిర్ణయం పేర్కొంది. సర్వోన్నత న్యాయస్థానం తాజా తీర్పుతో ప్రైవేట్ యాజమాన్యాల యాజమాన్యంలోని అన్ని వనరులను ఇకపై ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు వీలుండదు.

సుప్రీంకోర్టు తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనంలో ఇద్దరు న్యాయమూర్తులు భిన్నమైన నిర్ణయం తీసుకున్నారు. బెంచ్ నిర్ణయాన్ని జస్టిస్ బివి నాగరత్న పాక్షికంగా విభేదించగా.. జస్టిస్ సుధాన్షు ధులియా పూర్తిగా విభేదించారు. రాజ్యాంగం ప్రకారం, ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రైవేట్ యాజమాన్యంలోని అన్ని వనరులను స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని మంగళవారం 7:2 మెజారిటీ నిర్ణయంలో సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే, కొన్ని కేసుల్లో ప్రభుత్వాలు ప్రైవేట్ ఆస్తులను క్లెయిమ్ చేసుకోవచ్చని సీజేఐ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం పేర్కొంది.

## కెనడాది నిరాధార ఆరోపణలు చేస్తోంది

కెనడా ప్రభుత్వంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. కెనడాలో ఓ హిందూ దేవాల యంపై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి నేప థ్యంలో జైశంకర్ తీవ్రంగా స్పందించారు. కెనడాపై తాను మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నానని... ఒకటి నిరాధార ఆరోపణలు చేస్తోందని, రెండోది భారత దౌత్యవేత్తలపై నిఘా పెట్టిందని, ఇది సరైనది కాదని కేంద్రమంత్రి అన్నారు. మూడోది మనమంతా చూస్తున్నామని, అందుకు ఈ వీడియోనే సాక్ష్యం అని ఆలయంపై దాడి ఘటనను ఉద్దేశించి అన్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుంటే అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారనే విషయం తెలిసిపోతోందని విమర్శించారు. అమెరికా ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఆ దేశంతో భారత్?కు సత్సంబంధాలు కొనసాగుతాయన్నారు. డొనాల్డ్ ట్రంప్‌తో సహా గత ఐదు ప్రభుత్వాల హయాంలో ఆ దేశంతో భారత్ మంచి సంబంధాలను కొనసాగించిందని వెల్లడించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇరుదేశాల మధ్య స్నేహం పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కచ్చితత్వంలేని సమాచారం..

ప్రముఖ వ్యక్తులు.. చారిత్రక కట్టడాలు.. ప్రముఖ ప్రదేశాలు.. ఇలా ఏ సమాచారం కావాలన్నా ముందుగా గుర్తొచ్చేది వికీపీడి యా ఈ ఎన్‌సైక్లోపీడియా మనకు కావాల్సిన సమాచారాన్ని అందిస్తోన్న విషయం తెలిసిందే. అయితే, ఈ వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ చేసింది. ఇందులో కచ్చితత్వం లేని సమాచారం ఉంటోందన్న ఫిర్యాదుల మేరకు నోటీసులు పంపింది. వికీపీడియాలో లభించే సమాచారంలో పక్షపాత ధోరణి, తప్పుడు సమాచారం ఉంటోందన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వికిపీడియాలో వివిధ అంశాలకు సంబంధించి పక్షపాత ధోరణి కనిపిస్తోందని, కచ్చితత్వంలేని సమాచారం ఉంటోందని పలువురి నుంచి ఫిర్యాదులు అందాయి. దీంతో వికీపీడియాకు కేంద్రం నోటీసులు పంపించింది. చిన్న సంపాదకులకు, సంస్థలకు కూడా కంటెంట్‌పై ఎడిటోరియల్ నియంత్రణ ఉంటుందని... కానీ వికీపీడియాకు ఆ వ్యవస్థ ఎందుకు లేదని కేంద్రం ప్రశ్నించింది. వికీపీడియాను మధ్యవర్తిగా కాకుండా... పబ్లిషర్‌గా ఎందుకు పరిగణించకూడదని ప్రశ్నించింది. కొంతమంది వ్యక్తులతో కూడిన బృందానికి మాత్రమే ఈ పేజీల్లోని సమాచారంపై నియంత్రణ ఉందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని పేర్కొంది. ప్రజలకు అందించే సమాచారంలో తమను ప్రచురణకర్తలుగా కాకుండా మధ్యవర్తులుగా చూడాలని వికీపీడియా చెబుతుండగా... కేంద్రం మాత్రం ప్రచురణకర్తగా ఎందుకు చూడవద్దని ప్రశ్నించింది. ఈ నోటీసులకు వికిపీడియా స్పందించిన తర్వాత కేంద్రం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కాగా, ఇటీవలే వికీపీడియా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. ప్రముఖ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐ కూడా వికీపీడియాపై కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు దావా వేసింది.

## కమలా హారిస్ గెలుపు కోసం స్వగ్రామంలో ప్రత్యేక పూజలు

**తులసేంద్రపురం:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ విజయం సాధించాలని కోరుకుంటూ ఆమె స్వగ్రామమైన తమిళనాడులోని తులసేంద్రపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రజలు కమలా హారిస్ గెలుపుకోసం అక్కడి అమ్మవారి ఆలయంలో పూజలు, ప్రార్థనలు చేశారు. హారిస్ తాతగారైన(తల్లికి తండ్రి) పీపీ గోపాలన్ వందేళ్ల క్రితం ఈ గ్రామంలో జన్మించారు. ఆ తర్వాత చెన్నైకి వెళ్లి ప్రభుత్వాధికారిగా రిటైరయ్యారు. కాగా, తులసేంద్రపురం గ్రామంలో హ్యారిస్ విజయం కోరుకుంటూ టెంపుల్ సెర్మనీలో స్థానికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ గడ్డపై పుట్టిన ఆడకూతురు అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకుంటూ ఆలయం వెలుపల స్థానిక రాజనీయనేత అరుల్‌మొళి

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com